# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

## వార్త

సోమవారం 13 జూలై 2026


## ఏకశిలానగర ఒంటిమిట్ట క్షేత్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటాం



ఒంటిమిట్ట, జూలై 12. ప్రభాతవార్త: ఆంధ్ర భద్రాద్రి ఏకశిలానగరం ఒంటిమిట్ట క్షేత్ర అభివృద్ధికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉంటుందని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు శ్రీ కోదండరామస్వామి ఆలయ పరిసర సన్నిధిలో అన్నారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశం నిర్వహించారు. జగన్మోహన్ రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లు ఏకశిలానగరం ఒంటిమిట్ట క్షేత్ర అభివృద్ధి ఎన్ డి ఏ కూటమి ప్రధానమన్నారు. అదేవిధంగా మండల అభివృద్ధికి కట్టుబడి ఉందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ఒంటిమిట్టలో సీతారామ కళ్యాణం అధికారకంగా నిర్వహించి రైతన్నల అభివృద్ధి కొరకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా 12 కోట్లు వ్యయంతో ఒంటిమిట్ట చెరువులో నీరు నింపి జలకళ తీసుకురావడమే కాకుండా ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ఎన్డీఏ కూటమి అహర్నిశలు కృషి చేస్తోందని ఆయన అన్నారు. రాయలసీమలోనే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల వెంకటేశ్వర స్వామి, శ్రీశైల మల్లికార్జున స్వామి, ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయ పుణ్యక్షేత్రాలు ఉండగా అత్యంత ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఈ మూడు క్షేత్రాల్లోకి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయాన్ని ప్రత్యేకంగా భావించి ఒంటిమిట్ట క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఎక్కువగా కృషి చేస్తూ ఉండడం గొప్ప పర్యాటక కేంద్రంగా భక్తులను ఆకర్షితులను చేసే విధంగా ..మిగతా 4పేజీలో

## మదనపల్లెలో రూ.32 లక్షల విలువ చేసే గుట్కా పట్టివేత

### దుకాణ యజమాని అరెస్ట్



మదనపల్లెక్రైం, జూలై 12 ప్రభాతవార్త. మదనపల్లె పట్టణంలో అక్రమంగా విక్రయిస్తున్న రూ.32 లక్షల విలువైన గుట్కా, కూల్‌లిప్, ఖైనీ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఒకటో పట్టణ సిఐ రాజారెడ్డి తెలిపారు. దుకాణ యజమాని నభి ఖాన్ అలియాస్ ఇమ్రాన్‌ను అరెస్ట్ చేశారు. సిఐ రాజారెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ యం. వెంకటాద్రి పర్యవేక్షణలో శనివారం అప్పారావు వీధిలోని ఇమ్రాన్ ట్రేడర్స్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 60 బస్తాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 26,760 కూల్‌లిప్, గుట్కా, చైనీ ఖైనీ ప్యాకెట్లను సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండవలసిన స్పష్టమైన పిక్టోరియల్ హెల్త్ వార్నింగ్ లేకుండా వీటిని విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈశ్వరమ్మ కాలనీకి చెందిన కాల్వగడ్డ నభి ఖాన్ అలియాస్ ఇమ్రాన్ (48) ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద ఉన్న దుకాణాలకు ఈ నిషేధిత పొగాకు ఉత్పత్తులను సరఫరా చేస్తూ స్కూల్ పిల్లలకు, యువతకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని సీఐ రాజారెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. యువతను, పిల్లలను మత్తుకు బానిసలను చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని సి ఐ హెచ్చరించారు.

## 73 మంది అనారోగ్య బాధితులకు చెక్కులను పంపిణీ

# చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి జులై 12 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన !! క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాయచోటి నియోజకవర్గ అబ్జర్వర్ అన్నా అనిత యాదవ్‌తో కలిసి 73 మంది అనారోగ్య బాధితులకు మొత్తం రూ.63 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి బాధితుడికి త్వరితగతిన సహాయం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలు కష్టకాలంలో అండగా నిలవడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని అన్నారు. రాయచోటి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రజల సంక్షేమమే తమ రాజకీయాల లక్ష ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**సీఎం చంద్రబాబు నిర్ణయానికి డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు హర్షం**

సీఎం చంద్రబాబు నిర్ణయానికి హర్షం వ్యక్తం చేసిన డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు రాయచోటి జులై 12 ప్రభాతవార్త పాత పెన్షన్ విధానం అమలుకు రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం డివిజన్ కన్వీనర్ పలుచూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, యువజన !! క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి థాంక్యూ సీఎం సర్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



## దళితుడి ఇంటిపై

# వైసీపీ అగ్రవర్ణాల దాడి

### మోటార్ బైక్ దగ్ధం చేసి ఇల్లు ధ్వంసం



వైసిపి వర్గీయులు కాల్చివేసిన మోటార్ బైక్, విలపిస్తున్న బాధితుడు విజయ్ కుమార్

రాజంపేట, జూలై 12 ప్రభాతవార్త: గత ఎన్నికల్లో టిడిపి వైపు పని చేశారని దళిత కుటుంబంపై వైసీపీ అగ్రవర్ణాల యువకులు దాడి చేసి బుర్ర పై కాల్చి ఇంటిని ధ్వంసం చేశారు. ఈసంఘటన రాజంపేట మండలం రేణింతల అరుంధతివాడలో జరిగింది.టిడిపి కి చెందిన కుంభగిరి విజయ కుమార్, తన స్నేహితులు నరసింహ, నాగరాజు లు బైక్ పై ఇంటికి వెళుతున్న సమయంలో కక్షపూరితంగా కారుతో వైసీపీ నేతలు ,శిరీష్ రెడ్డి, కిట్టు, కిషోర్ రెడ్డి ఢీ కొట్టారు.గాయపడిన వారు కుటుంబీకులు తో కలిసి రాజంపేటకు వెళ్లి కేసు పెట్టి లోపు మరలా ఇంటి పై దాడి చేసి మోటార్ వెహికల్ కాల్చి ,ఇంటిని ధ్వంసం చేశారు. ఇంట్లో సామాన్లను పగలగొట్టారు. తన కుమార్తెను చంపుతామని బెదిరించారని బాధితుడుకుంభగిరి విజయ్ కుమార్ మీడియాకు తెలిపారు.ఇంట్లో ఉన్న చిన్నారి అనురాధ మెడపై కత్తి పెట్టి, కులం పేరుతో దూషిస్తూ మీ నాన్నను మూడు రోజుల్లో చంపేస్తా మంటూ మా మీద కేసు పెట్టి మీరు బతకగలరా అని బెదిరించి రెండు కార్లలో సుమారు 15 మందితో ఇంటిలోని ఫర్నిచర్, పైకప్పు ధ్వంసం చేశారని విలపిస్తూ చెప్పాడు. దళితులకు రక్షణ ఎక్కడ అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుచరుల అరాచకాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితులకు ఫిర్యాదు మేరకు మన్నూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. దెబ్బతిన్న ఇంటిని, సామాన్లను, కాల్చివేసిన మోటార్ బైక్‌ను పరిశీలించారు.

## గంజాయి, మద్యం మత్తులో యువత..

### ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు



ముద్దనూరు, జూలై 12 (ప్రభాతవార్త): మండలంలో గంజాయి, బెల్ట్ షాపులు ఉండటంతో నిత్యం మద్యానికి బానిస అవుతున్నారు.యువత భవిష్యత్తుపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మత్తు పదార్థాలకు బానిసవుతున్న కొందరు యువకులు తమ ఆరోగ్యం, కుటుంబ జీవితం, ఉపాధిని కోల్పోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మండలంలోని కాండ్లపల్లె గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం, గంజాయికి బానిసై కుటుంబ కలహాల నేపథ్యంలో పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎల్ ఎం కాంపౌండ్ లో మరొక వ్యక్తి ఇలాగే ఆత్మహత్య చేసుకున్నాడు.అదే విధం గా మండలం లో ని కొన్ని గ్రామాలలో గంజాయి మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు .కొందరు యువకులు గంజాయి సేవించి ద్విచక్ర వాహనాలను అతివేగంగా నడుపుతూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు జ్ఞాపకశక్తి తగ్గడం, ఆలోచనా సామర్థ్యం దెబ్బతినడం, కుటుంబ కలహాలు, రహదారి ప్రమాదాలు, నేరాలకు దారితీసే అవకాశం ఉందని చెబుతున్నారు. మత్తు వ్యసనం యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, యువత గంజాయి, మద్యం బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలతో పాటు కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై సీఐ నగేష్‌బాబును వివరణ కోరగా, గంజాయి విక్రయాలు, వినియోగంపై ఎలాంటి సమాచారం వచ్చినా వెంటనే స్పందించి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి: జులై 12 ప్రభాత వార్త లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పాలెం గొల్లపల్లిలో ఆయన పర్యటించి గోవిందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. గత రెండు సంవత్సరాల వెలుగులు ప్రాజెక్టు నుంచి కుడి కాలువకు 1.45 క్యూసెక్కుల నీరును విడుదల చేసి అన్ని చెరువులకు సాగునీరు అందించామన్నారు. ఇప్పటికీ చెరువుల్లో వెలుగులు ప్రాజెక్టు నీరు ఉన్నాయని బోరుబావుల్లో మీరు ఇప్పటికీ పుష్కలంగా ఉన్నాయన్నారు. ఇప్పటికే అక్కడక్కడ పంటలు సాగు చేసి నీరు లేక ఎండిపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. అంతే కాకుండా పాలెం గొల్లపల్లి, బి.ఎర్రగుడి గ్రామాలకు చిన్నపోతుల ప్రాజెక్టు నుంచి సాగునీరు అందిస్తామన్నారు. మండలంలో గ్రామీణ మారుమూల ప్రాంతాలకు మూడు కోట్ల రూపాయలతో తారు రోడ్లు 7 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. రాబోయే కాలంలో లక్కిరెడ్డిపల్లె మండలంలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. అనంతరం అనారోగ్యంగా బాధపడుతున్న మునిస్వామిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్ మోహన్, రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగోల రెడ్డయ్య యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎన్ డి షఫినాయక్, టిడిపి సీనియర్ నేత డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జి సంకారపు జయరాం, ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, కోనంపేట మాజీ సర్పంచ్ లక్షీ ్మనారాయణ, చెన్నకేశవులు, మాజీ ఎంపీటీసీ గంగయ్య యాదవ్, సిద్ధక వెంకటరామిరెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ వెంకట్రామరాజు, యోగాంజల్ రెడ్డి, వీరాంజనేయులు నాయుడు, దండే శ్రీనివాసులు, చెల్లు చంద్ర, టీడీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీవారి చక్రస్నానంతో ఘనంగా ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### వైభవంగా పుష్పయాగం



బద్వేల్ అర్బన్ జూలై 12 ప్రభాతవార్త

బద్వేల్ పట్టణంలోని శ్రీ మహాలక్షీ ్మ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీవారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీవారి చక్రస్నానం,పుష్పయాగంతో ఘనంగా ముగిశాయని ఆలయ ధర్మకర్త వల్లంకొండు వెంకటరమణ, సెక్రెటరీ అంకయ్య తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఆలయ ఆవరణలో చలువ పందిళ్ల నీడన,మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు సుదర్శన సోమశేఖర్ స్వామి అర్చక బృందంచే శాస్త్రోక్తంగా శ్రీ మహాలక్షీ ్మ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి చక్రస్నానం

# పొట్టిపాడు రోడ్డులో ఉద్రిక్తత

**సిసి రోడ్ల నాణ్యత అంశంపై వైసిపి టిడిపి నాయకుల మధ్య వాగ్వివాదం**

**రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించిందంటూ వైసిపి ఆరోపణ**

**రోడ్ల నిర్మాణంలో ఏర్పడిన పగుళ్లపై రంగులు వేస్తున్న వైసిపి వారిని అడ్డుకున్న టిడిపి నాయకులు**

**ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు**



ప్రొద్దుటూరు జూలై 12 ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణంలో కూటమి నాయకులు చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం లో నాణ్యత లోపించిందని ప్రజల సొమ్మును దండుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇటీవల మీడియా సమావేశాలలో ఆరోపణలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా ఆదివారం పొట్టిపాడు రోడ్డు లోని సిసి రోడ్డు ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపించిందని అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. అంతేకాకుండా రోడ్డు నిర్మాణంలో ఏర్పడిన పగుళ్లను ప్రజలకు చూపించేందుకు ఆ పగుళ్లపై తెల్లని రంగులు వేయిస్తున్న నేపథ్యంలో ఇది తెలుసుకున్న టిడిపి నాయకులు హుటాహుటిన పొట్టిపాడు రోడ్డుకు చేరుకొని రంగులు వేస్తున్న వారిని అడ్డుకోవడంతో అక్కడే ఉన్న వైసిపి నాయకులు వాగ్వివాదానికి దిగారు. నెలరోజులు కాకముందే సిమెంట్ రోడ్డు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేపట్టడంతో పగుళ్లు ఏర్పడ్డాయని ఆరోపించారు. నిజంగా సిమెంట్ రోడ్డులో నాణ్యత లోపించి ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలి కానీ రోడ్డుపై రంగులు వేయడం ఎంతవరకు సమంజసం అని టిడిపి నాయకులు వాదించారు. కేవలం ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక నిత్యం టిడిపిపై వైసిపి ఆరోపణలు చేస్తోందని అన్నారు. సిమెంట్ రోడ్డు నిర్మాణంలో ఎలాంటి అవగాహన లేకుండా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడడంపై టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిసి రోడ్డు నిర్మాణం లో నాణ్యత లోపించేలా పనులు చేయడాన్ని వైసిపి నాయకులు ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తుంటే అడ్డుకోవడం పై వైసీపీ నాయకులు ..మిగతా 3పేజీలో

# 16 ఏళ్లుగా భూమిని సాగు చేస్తున్నాం

### న్యాయం చేయాలని రైతు రమణారెడ్డి ఆవేదన .. భూ మాఫియాకు రెవెన్యూ అధికారుల అండ.. న్యాయం చేయాలని బీకేఎస్ నేతల ఆరోపణ




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రైతు రమణారెడ్డి

పులివెందుల, జూలై 12 , ప్రభాత వార్త : పదహారేళ్లుగా తన ఆధీనంలో ఉండి సాగు చేసుకుంటున్న భూమిని తనది కాదంటూ వేధింపులకు గురిచేస్తున్నారని బాధిత రైతు రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పులివెందులలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో బీకేఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పులివెందుల మున్సిపల్ పరిధిలోని కె.వెలమవారిపల్లె రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్లు 348ఏ, 349ఏలలోని 2.96 ఎకరాల భూమిని 2009లో గాండ్లపెంట బాబులు అనే వ్యక్తి తనకు విక్రయించాడని తెలిపారు. అప్పటి నుంచి తాను ఆ భూమిని సాగు చేసుకుంటూ వస్తున్నానని, అదే భూమిని ఆధారంగా చేసుకుని బ్యాంకుల నుంచి రుణాలు కూడా పొందినట్లు వెల్లడించారు.అయితే ఇటీవల తనకు భూమి విక్రయించిన వ్యక్తి అదే భూమిని మరొకరి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిసిందని ఆరోపించారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వారు నోటీసులు జారీ చేశారని, నోటీసుల మేరకు తాను అన్ని ఆధారాలను సమర్పించినప్పటికీ సంబంధిత వ్యక్తి హాజరుకాలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ భూమిని వేర్వేరు పేర్లతో రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆరోపించారు.ఈ వ్యవహారంపై ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్‌లకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన కారణంగా తనపై దాడులు కూడా జరిగాయని, రికార్డుల పరంగా అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నప్పటికీ న్యాయం దక్కడం లేదని తెలిపారు.అనంతరం బీకేఎస్ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర యువ ప్రముఖ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతు రమణారెడ్డి వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతుకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పులివెందుల ప్రాంతంలో భూ ఆక్రమణలు, భూ మాఫియా కార్యకలాపాలు పెరుగుతున్నాయని, దీనివల్ల నిజమైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. భూ వివాదాలతో బాధపడుతున్న ఇతర రైతులు కూడా తమ దృష్టికి తీసుకురావాలని, వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు.ఈ సమావేశంలో బీకేఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఓటరు ప్రక్రియకు ఇక రెండు రోజులే

### అర్హులందరూ మ్యాపింగ్ చేసుకోండి : ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, జులై 12 ప్రభాతవార్త: సర్ ఓటరు ప్రక్రియకి కేవలం రెండు రోజులు మాత్రమే ఉందని అర్హులందరూ ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకోవాలంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే పలు సచివాలయాల్లో జరుగుతున్న సర్ ప్రక్రియను సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఎల్‌ఓల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకొన్న ప్రతి ఓటరు నూరుశాతం ఓటరు సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు చాలా విలువైందన్నారు. 2002 ఓటరు జాబితాకు సంబంధించి ఎలాంటి అధారం ఉన్నా తక్షణం బిఎల్‌ఓలను సంప్రదించి ఓటరు జాబితాల్లో మ్యాపింగ్ చేసుకోవాలని సూచించారు. బిఎల్‌ఓలు కూడా ఓటర్ల నివాసాల వద్దకు వెళ్ళి తక్షణం మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అర్హులైన వారందరూ ఓటర్లుగా నమోదు కావాలని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తొలుత ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రజాధర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్ళి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. పట్టణంలోని శేషసాయి పంక్షన్‌హాలులో కళాసంస్కృతి చేనేత హస్తకళ మేళా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబ్యూషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

## ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శుల ఎన్నిక

### మహిళా కన్వీనర్‌గా విజయ్ కుమారి



బద్వేలు అర్బన్, జూలై 12, ప్రభాతవార్త: ఏఐవైఎఫ్ కడప జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా మునిరత్నం, సుధాకర్‌లు ఎన్నికయ్యారు. అలాగే విజయ కుమారిని జిల్లా మహిళా కన్వీనర్‌గా ఎన్నుకున్నారు.కడప సీపీఐ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఏటా 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ అమలు కాలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి రూ.3000 ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారని ఆరోపించారు. డీఎస్సీలో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ జరిపి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదని, ఉపాధి అవకాశాలు లేక యువత ఇతర రాష్ట్రాలు, గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలపై కడప జిల్లాలో ఏఐవైఎఫ్‌ను పటిష్ఠంగా నిర్మిస్తామని, భవిష్యత్తులో పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు.

## పవన్ త్వరగా కోలుకోవాలని ఎల్లటూరి పూజలు



మన్నూరు ఎల్లమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న శ్రీనివాసరాజు, జనసేన నేతలు

రాజంపేట,జూలై 12 ప్రభాతవార్త : జనసేన అధినాయకుడు, డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని రాజంపేట నియోజకవర్గ జనసేన నేత ఎల్లటూరి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆదివారం పూజలు నిర్వహించారు. స్థానిక ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారికి పవన్ కళ్యాణ్ పేరుపై అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన ఆరోగ్య సంపూర్ణత కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా రెండు భుజాలకు సంబంధించిన గాయాల కారణంగా తీవ్ర నొప్పిని ఎదుర్కొంటూనే పవన్ కళ్యాణ్ ప్రజా జీవితంలో తన బాధ్యతలను ఏమాత్రం విస్మరించలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పర్యటనల్లో శారీరక ఇబ్బందులను సహిస్తూ ప్రజలను కలుసుకుని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాల కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సమ్మెట శివప్రసాద్,మోలా, డ్రిప్ కుమార్, పెడకాల సుధాకర్, నారాయణ, భాస్కర్ ,అనిత,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

### ఎస్.ఐ. తాయార్ హుస్సేన్



వేంపల్లె, జూలై 12, ప్రభాతవార్త: మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తాయార్ హుస్సేన్, ఎస్ఐ తిరుపాల్ నాయక్ లు హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు నడిపే మైనర్ పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు ఎస్ఐ తాయార్ హుస్సేన్, తిరుపాల్ నాయక్ లు కౌన్సిలింగ్ ఇచ్చారు. సైకిల్ తొక్కే వయసులో ఉన్న చిన్న పిల్లలు మోటర్ వాహనాలు ఇవ్వడం నేరం అన్నారు. చిన్న పిల్లలు వాహనాలు ఇవ్వడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాబట్టి పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారు మాత్రమే వాహనాలు నడపాలని తెలిపారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే మొదటి సారిగా రూ.5 వేలు జరిమాన విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధవటం రేంజ్‌లో కూంబింగ్

### అటవీ క్షేత్ర అధికారి కళావతి



సిద్ధవటం, జూలై 12 ప్రభాతవార్త : సిద్ధవటం రేంజ్ పరిధిలోని రోళ్ళబోడు, గొల్లపల్లె, సిద్ధవటం ఫారెస్ట్ బీట్ లలోని సమస్యాత్మక, అటవీ ప్రదేశాలలో రెండు రోజులుగా తమ సిబ్బంది కూంబింగ్ నిర్వహించారని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం అటవీ శాఖ కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ కడప ఇన్చార్జి, డీఎఫ్ఓ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు సబ్ డీఎఫ్ఓ స్వామి వివేకానంద సూచనల మేరకు రెండు రోజులపాటు అటవీ ప్రాంతాలలో అనుమానిత ప్రాంతాల్లో తమ సిబ్బంది కూంబింగ్ నిర్వహించారన్నారు కొండ సంపద కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు అటవీ ప్రాంతంలో పచ్చదనంతో ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం తెలపాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, ముక్తార్ భాష, రోళ్ళబోడు బీట్ అధికారి, విశ్వనాథ్, సిద్ధవటం బీట్ అధికారి పెంచల రెడ్డి, గొల్లపల్లి బీట్ అధికారి మధు, సాబ్ బావి, రోళ్ళ బోడు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## విస్తృత వాహనాలు తనిఖీ

### ఎస్సై హారిక



సిద్ధవటం, జూలై 12 ప్రభాతవార్త : గ్రామ శివారులోని ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద ఎస్సై హారిక విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులోని ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద ఆదివారం సాయంత్రం మండల ఎస్సై హారిక విస్తృతంగా వాహనాలు తనిఖీచేబట్టి పలువురికి కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ వాహన పత్రాలు కలిగి ఉండాలని ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని మితిమీరి ప్రయాణికులు తరలిస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని ద్విచక్ర వాహనదారులకు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు లైసెన్స్, హెల్మెట్ ధరించని వాహనదారులకు ఒక్కో వాహనానికి 185 చొప్పున 10 ద్విచక్ర వాహనదారుల యజమానులకు జరిమానా విధించారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ కార్యక్రమం పై వినూత్న అవగాహన

### తహసిల్దార్ శివకుమార్



పీలేరు జూలై 12 ప్రభాతవార్త: ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఈనెల 14వ తేదీ ముగిస్తుండడంతో ఓటర్ కార్డుకు అప్డేట్ చేసుకొని మరికొందరి కోసం పీలేరు తహసిల్దార్ శివకుమార్ బృందం వినూత్న ప్రచార కార్యక్రమానికి తెరలేపారు ఇప్పటికే పీలేరు మండల పరిధిలోని పట్టణముతో పాటు ప్రతి పల్లెకి ప్రతి ఇంటికి ఎస్ ఐ ఆర్ బృందం ప్రచార కార్యక్రమానికి మొదలు పెట్టడమే కాకుండా ఆటోలో మైకుల ద్వారా ఓటు విలువను తెలియజేసి హక్కును కల్పించుకునేందుకు ఎస్ఐఆర్ ఫారాన్ని నింపని మరికొందరికి నేరుగా ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి కార్యక్రమం ముగిస్తుండడం ప్రతి ఒక్కరూ రెండు రోజులలోపే తమకు ప్రభుత్వం కల్పించిన హక్కును కల్పించుకొని ఓటు విలువ తెలియజేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా స్థానిక సిబ్బంది ప్రతి ఒక్కరూ వీఆర్వోలు వీఆర్ఏలు పంచాయతీ సిబ్బంది తో పాటు పలు రకాల ఉద్యోగస్తులు ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలతో పాటు తుదిదశకు తీసుకురావడంలో అందరి కృషి అభినందనీయమని తహసిల్దార్ అన్నారు అదే విధంగా ఇప్పటికే సుమారు 90 శాతం పూర్తికావస్తుందని మిగిలిన 10 శాతం కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని వారికున్న హక్కులను కల్పించుకునేందుకు చొరవ చూపాలని ఆయన కోరారు. ఏది ఏమైనప్పటికీ పీలేరు మండల పరిధిలో ఆటోలు మైకులు వీఆర్ఏల బృందం తహసిల్దారుల బృందం తో పాటు పలు రకాల అధికారులు ప్రచార కార్యక్రమాన్ని మొదలుపెట్టి 100 శాతానికి ప్రభుత్వం విధించిన గడువు లోపల పూర్తి చేసేందుకు సాయి శక్తుల కృషి చేస్తామని తహసిల్దార్ అన్నారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు మండల సర్వే రెడ్డి శేఖర్, సర్వేర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం గారూ!కొప్పర్తి పారిశ్రామిక సాంకేతిక శిక్షణా కేంద్రం ఏర్పాటు ఎప్పుడు..?

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె జూలై 12 ప్రభాతవార్త : కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామికవాడలో పారిశ్రామిక సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని ఎప్పుడు ఏర్పాటు చేస్తారని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం తులసి రెడ్డి వేంపల్లె లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన 6 నెలల లోపల కేంద్ర ప్రభుత్వం విశాఖ చెన్నై పారిశ్రామిక వాడను నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో 13వ షెడ్యూల్లో స్పష్టంగా పేర్కొనడం జరిగిందని అన్నారు. ఆలస్యమైనప్పటికీ ఇప్పుడిప్పుడే ఆ ప్రయ త్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇందులో భాగంగా 2023 డిసెంబర్ 4వ తేదీన కేంద్ర ప్రభుత్వం కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక వాడలో పారిశ్రామిక సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని 250 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో 19.5 ఎక రాలలో మంజూరు చేసింది. కానీ దురదృష్టవశాత్తు రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వం ఈ కేంద్రాన్ని కడప జిల్లా కొప్పర్తి నుండి అమరావతికి మారుస్తూ 2024 సెప్టెంబర్ 24న జీవో 56 జారీ చేసింది. ఈ విధంగా రాయలసీమకు తీరని అన్యాయం చేయాలని చంద్రబా బు ప్రభుత్వం ప్రయత్నం చేసింది. దీనిపై రాయలసీమ ప్రాం తం నుండి, ప్రత్యేకించి కడప జిల్లా నుండి ప్రజలు,రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు కూటమి ప్రభుత్వం పై తీవ్ర నిరసన తెలియజేశాయి. ప్రజా స్పందనకు భయపడి ఈ కేంద్రాన్ని అమ రావతికి మార్చము, కొప్పర్తిలోనే ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రెండు సంవ త్సరాలు అయినా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ప్రభుత్వ వాలకం చూస్తుంటే ఈ కేంద్రాన్ని అమరావతికి తరలించాలన్న దుర్బుద్ధి ఏమైనా ఉందా అన్న అనుమానం వస్తోంది. అదే జరిగితే కూట మి ప్రభుత్వం రాయలసీమ ప్రజల నుండి తీవ్ర ప్రతిఘ టన ఎదుర్కోవాల్సి వస్తుందని తులసిరెడ్డి హెచ్చరించారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టెండర్స్ పిలిచి, పనులు ప్రారంభించి, త్వరలో ఈ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించాలని తులసిరెడ్డి కూటమి ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాయలసీమ ప్రజల ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. శ్రద్ధాంజలి. గంధర్వ గాయని ఎస్ జానకమ్మ మృతి పట్ల తులసి రెడ్డి విచారం వ్యక్తం చేశారు.ఆమెలేని లోటు సంగీత ప్రపంచం లో మరెవరు తీర్చలేరని అన్నారు. జానకమ్మ పవిత్రాత్మకు పర మేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని తులసిరెడ్డి ప్రార్థించారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కుడి భుజానికి శస్త్ర చికిత్స విజయవంతం కావడం పట్ల తులసి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు.

## కురుబ సంఘం గౌరవాధ్యక్షుడిగా జి. కృష్ణమూర్తి ఏకగ్రీవ ఎన్నిక

### సర్వసభ్య సమావేశంలో కీలక తీర్మానాలు



కురుబ సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కురుమ సంఘం సభ్యులు

పీలేరు, జూలై 12 ప్రభాతవార్త : రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన పీలేరు మండల కురుబ సంఘం అధ్యక్షుడు వసంతాల రాజా అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ జి. కృష్ణమూర్తి పీలేరు మండల కురుబ సంఘం గౌరవాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం ఏర్పాటు సమయంలో గౌరవాధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి వ్యక్తిగత కారణాల వల్ల బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు తెలియజేయగా, సర్వసభ్య సమావేశం ఆయన విజ్ఞప్తిని ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం సభ్యులందరి సమ్మతితో శ్రీ జి. కృష్ణమూర్తి గారిని గౌరవాధ్యక్షుడిగా ఎన్నుకుని ఘనంగా సన్మానించారు. సమావేశంలో 09062026న నిర్వహించిన ప్రతిభా పురస్కార కార్యక్రమం ఆదాయం–వ్యయ లెక్కలను సభ్యుల ముందుంచి ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే పీలేరులో శ్రీ కనకదాస మహానుభావుల విగ్రహ స్థాపనకు అవసరమైన చర్యలను వెంటనే ప్రారంభించాలని తీర్మానించారు. కురుబ సంఘానికి చెందిన విద్యార్థులు ఎంబీబీఎస్, ట్రిపుల్ ఐటీ, ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన వారు, అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఘనంగా సన్మానించాలని నిర్ణయించారు. అదేవిధంగా, ఆర్థికంగా వెనుకబడినప్పటికీ ఉన్నత విద్యలో ప్రతిభ కనబరుస్తున్న కురుబ విద్యార్థుల్లో ఒకరు లేదా ఇద్దరిని ఎంపిక చేసి, వారి విద్యాభ్యాసానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని పీలేరు మండల కురుబ సంఘం ద్వారా అందించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సమాజ ఐక్యత, విద్యాభివృద్ధి, యువత సాధికారత, సామాజిక సేవే తమ ప్రధాన లక్ష్యాలని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, యువజన ప్రతినిధులు, మహిళా సభ్యులు, కురుబ సంఘానికి చెందిన పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాయపల్లెలో పోలేరమ్మ, పోతురాజుకు బోనాలు




కాశి నాయన జూలై 12, ప్రభాతవార్త: పోరుమామిళ్ల మండల పరిధిలోని రామాయపల్లె గ్రామంలో పోలేరమ్మ పోతురాజు బోనాలు పండుగ ఘనంగా నిర్వహించారు. పోలేరమ్మకు బోనం సమర్పించాలంటే ముందుగా గాజుల వెంకటసుబ్బయ్య నాగేంద్ర,, శ్రీను వారి కుటుంబీకుల ఆనవాయితీగా వారి ఇంటి నుండి పోలేరమ్మకు పసుపు కుంకుమ వస్త్రాలు తీసుకురావడం జరిగింది అనంతరం రామయ్య పల్లె గ్రామంలో మూడు రోజులు హోమం, చివరి రోజు ఆదివారం రోజున రామాయపల్లి పురవీధులలో తప్పెట్లు, మేళ తాళాలతో, కోలాటం, డాన్సులు, కర్ర తిప్పడం, ఇంటింటి నుండి బోనంతో కుటుంబ సమేతంగా వచ్చి, స్వామి వారికి ధూప, దీప, నైవేద్యము, సమర్పించి పోలేరమ్మ ప్రతి సంవత్సరం గ్రామములో పిల్లలకు,పెద్దలకు, ఎలాంటి చీడా, పీడలు, కలవకుండా ఉండాలని, గ్రామ ప్రజలు నమ్మకంతో గ్రామ దేవత పోలేరమ్మ, పోతురాజు స్వామికి ఘనంగా గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా గ్రామంలోని ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మా పంట, పొలాలలో, పంటలు బాగా రావడం, పశువులకు గాలి కుండ్లు రాకుండా చూడడం, కరోనా సమయములో కూడా మా గ్రామము నుండి ఏ ఒక్కరికి ప్రాణ నష్టం జరగకుండా ఆ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు మా గ్రామ ప్రజలపై ఉండడమే మాకు సంతోషకరమని వారి నమ్మకం అభిప్రాయమని వారు తెలియజేశారు. అనంతరం పిడుగు పిరయ్య, పిడుగు చిన్న పిరయ్య, సిద్దయ్య కుటుంబ సభ్యుల సహకారంతో మంచి రుచికరమైన భోజనము గ్రామ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది అలాగే గాజుల నాగేంద్ర 600 మందికి బాదంపాలు, పిడుగు నాగార్జున చికెన్, ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగదాసరి పెంచలయ్య,, అల్లూరి రవి, శ్రీధర్ల నాగేష్, అక్కి దాసరి వెంకటరమణ, పిడుగు చిన్న పీరయ్య, గుర్రాల చిన్న నారాయణ, పిడుగు శ్రీకాంత్, పిడుగు నాగార్జున, అల్లూరి ఓబయ్య, గుర్రాల నవీన్, బొగ్గవరపు మస్తాన్, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసుకోండి



వేంపల్లె, జూలై 12, ప్రభాతవార్త : ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి,,, ఆదివారం స్థానికమూడవ సచివాలయం లో బిఎల్ఓ లు, అశోక్ కుమార్, రాజేశ్వరి, మేరీ,ఎంపీటీసీ రాజకుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ రహమాతుల్లా, వార్డు మెంబర్ రత్నం,వైస్సార్సీపీ నాయకులు దస్తగిరి, షకూర్,లు పాల్గొని ఎస్ ఐ ఆర్ పనులు వేగవంతం చేస్తున్నారు,, ఎస్ఐఆర్ ప్రక్రియ కార్యక్రమంలో పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి బిఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఓటరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగి ఉన్న ఓటర్ల పేర్లు చేజారకుండా బిఎల్ఓ లు అప్రమత్తంగా, బాధ్యతగా పని చేసి ప్రజల కు అందజేస్తున్నారు . ఇప్పటికే ప్రతి బూత్ లలో సుమారు 80/శాతం వరకు ఎస్ ఐ ఆర్ పూర్తి చేసే అలాగే మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఓటర్లు సమగ్ర నివేదికతో ఎస్ఐఆర్ పత్రాలు బిఎల్ఓ లు అందజేస్తున్నారు, ఈ కార్యక్రమం లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి క్రియాశీలక సభ్యుడిపై బీరు బాటిళ్లతో దాడి



మదనపల్లెక్రైం, జూలై 12 ప్రభాతవార్త. మదనపల్లిలో బిజెపి క్రియాశీలక సభ్యుడుపై బీరు బాటిళ్ల తో దాడి చేసిన సంఘటన ఆదివారం జరిగింది. బాధితుడి కథనం మేరకు.. పట్టణంలోని రెడ్డీస్ కాలనీ లో నివాసం ఉన్న కోసూరి భవాని ప్రసాద్ బిజెపిలో క్రియాశీలక సభ్యుడుగా ఉన్నారు. ఆదివారం నేటివారిపల్లి లోని హోటల్ లో బిర్యాని కొనుగోల కోసం వెళ్లిన సమయంలో అక్కడ పనిచేసే మాస్టర్ పవన్ కు, భవాని ప్రసాదకు ఘర్షణ జరిగింది. హోటల్ యజమాని సత్య చెప్పడంతో అక్కడి నుంచి భవాని ప్రసాద్ తిరిగి ఇంటికి వెళ్తుండగా టమాటా మార్కెట్ ఎదురుగా పవన్, అతని స్నేహితుడు నాగేంద్ర, ప్రశాంత్, మహేష్ లు బీరుబట్టలతో దాడి చేసి గాయపరిచారు. గాయపడిన భవానీని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, బిజెపి నాయకులు ఆసుపత్రికి చేరుకుని భవాని ప్రసాద్ ను పరామర్శించారు. వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వర్షాలు కురవాలంటూ సత్యమ్మకు 101 బిందెలతో జలాభిషేకం



వేంపల్లె:జూలై 12, ప్రభాతవార్త, వేంపల్లె పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లె గ్రామ దేవత నైనా సత్యమ్మకు 101 బిందెలు నీళ్లను గ్రామస్తులు వేశారు. ఆదివారం చింతలమడుగుపల్లెలోని పులిమేర్లలో వెలిసిన గ్రామ దేవత సత్యమ్మకు గ్రామస్తులు అందరూ కలిసి ప్రత్యక పూజాలు చేపట్టారు. అలాగే సకాలంలో వర్షాలు కురవాలంటూ వేడుకొని సత్యమ్మ విగ్రహనికి 101 బిందెలతో నీటిని తెచ్చి పోశారు. వర్షం కురిసేందుకు ప్రతి ఏడాది సత్యమ్మకు చింతలమడుగుపల్లె గ్రామస్తులు అందరూ కలిసి వేడుకగా 101 బిందెతో నీటిని తెచ్చి పోయడం ఆనవాయితీగా వస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి బిందెతో నీటిని తెచ్చి గ్రామ దేవతనైనా సత్యమ్మకు పోయడం వలన వర్షాలు కురవడం అనేది జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటికే వర్షాలు కురవాల్సి ఉండగా వర్షం జాడ కనిపించక పోవడంతో రైతులు సాగునీటికి, ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అలాగే సత్యమ్మ పేరు మీద పోటేలు కోసి మాంసాన్ని ప్రజలకు పంచడం జరుగుతుందని తెలిపారు. పూర్వం నుండి చింతలమడుగుపల్లెలోని ప్రజలు అందరూ కలిసి సత్యమ్మ వేడుకలు నిర్వహించుకొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలమడుగుపల్లె గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సినిమా థియేటర్లలో "ఎస్ఐఆర్" అవగాహన దృశ్యాలు తప్పక ప్రదర్శించాలి

### థియేటర్ యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

కడప, జూలై 12: ప్రభాతవార్త : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని సినిమా థియేటర్లలో ఈ నెల 14 వ తేదీ వరకు ప్రచార దృశ్యాలు, చిత్రాలను తప్పకుండా ప్రదర్శించాలని... థియేటర్ యాజమాన్యాలు, అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ ఆదేశాల మేరకు.. ఇప్పటికే జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా థియేటర్ యాజమాన్యాలకు అవసరమైన సూచనలు జారీ చేసామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే ఆయా మండలాల పరిధిలోని రెవెన్యూ అధికారులు కూడా సంబంధిత సినిమా థియేటర్ యాజమాన్యాలకు సూచనలు అందించాలన్నారు. ప్రతి సినిమా ప్రారంభానికి ముందు, అలాగే విరామ సమయంలో ఈ నెల 14వ తేదీ వరకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ అవగాహన దృశ్యాలు నిరంతరాయంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని బలిజలకు కేటాయించాలి



కురబలకోట జులై 12 ప్రభాతవార్త రాయలసీమ ప్రాంతానికి గవర్నర్ కోటాలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ పదవిని బలిజ సామాజిక వర్గానికి కేటాయించాలని అన్నమయ్య జిల్లా బలిజ సంగం సేవ అధ్యక్షుడు శెట్టి సీతారాం బాబు,జనసేన మండల అధ్యక్షుడు గుర్రాల మనోజ్ లు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం అంగళ్లలో నీ కురబలకోట ప్రెస్ క్లబ్ సమావేశంలో వారు మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన గుర్తింపు, ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఈ నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.గత ఎన్నికల్లో కూడా బలిజ సామాజిక వర్గానికి రాజంపేట నియోజవర్గం సీటును కేటాయిస్తామని మొండి చేయి చూపారననీ గుర్తు చేశారూ .ఈ దఫా గవర్నర్ కోటాలో కేటాయిస్తే మరింత ముందుకెళ్లి కూటమి ప్రభుత్వానికి మరింత బలోపేతానికి బలిజలు కృషి చేస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బలిజ సామజిక వర్గం నాయకులు అంగళ్లుమల్లయ్య కొండ ఆలయ చైర్మన్ కాకర్ల కృష్ణమూర్తి, రాజశేఖర్, జనసేన పార్లమెంట్ సబ్యురాలు ఉడుతా వాణి, కాకర్ల రమణ ,రామచంద్ర,హరిబాబు,మేస్త్రి రమణ,సుధీర్,పూల రామచంద్ర, గుర్రాల రమేష్, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఎద్దులకొండ



వేంపల్లి, జూలై 12, ప్రభాతవార్త వేంపల్లెలోని పవిత్ర పాపాగ్ని నదీ ఒడ్డున త్రేతాయుగంలో ఎద్దులకొండపై వెలసిన శ్రీలక్ష్మీ ృ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడిం దని ఆలయ ఈఓ సుభాష్,చైర్మన్ పీవీ రమణ తెలిపారు.కర్నూల్, తలుపు ల,నందిమండలం, కడప తదితర ప్రాంతాల్లో నుండి వచ్చిన భక్తులు తలనీ లాలు సమర్పించి, స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ ృ వృషభాచలేశ్వర స్వామి వారికి పంచామృతా భిషేకం, విశేష అలంకారం,నివేదన,మహామంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోవిందనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

### నేడు మదనపల్లె కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

మదనపల్లె, జూలై 12 ప్రభాతవార్త : మదనపల్లె కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10గంటల నుంచి ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) నిర్వహించనున్నట్లు కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు ప్రజాసమస్యలపై పిజిఆర్ఎస్‌లో ఆధారాలతో కూడిన అర్జీలను సమర్పించాలని కోరారు.


**సర్టిఫికెట్ పోయినది**

మిద్దె పవన్ కళ్యాణ్ తండ్రి మిద్దె వెంకట రమణ ఇంటి నెంబర్ **6/250/19/1G** రెవెన్యూ కాలనీ ప్రొద్దుటూరు మైదుకూరు టౌన్ మైదుకూరు మండలం వైఎస్ఆర్ కడప జిల్లా ఏపీ ఇంటి నుండి మైదుకూరు ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్తుండగా మార్గం మధ్యలో నా ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది నెం: **1811330984** దొరికిన వారు ఈ సెల్ నెంబర్‌కు తెలియజేయగలరు. **9553867737**



**బహిరంగ వేలము ప్రకటన**

కడప జిల్లా కడప మండల కడప పట్టణములో వుండే శ్రీముత్యాల శేషయ్య సత్రమునకు చెందిన బిల్డింగు నందు water సర్వీస్ సెంటర్‌కు బాడుగకు గాను బహిరంగ వేలమును కడప పట్టణము మందు మృత్యుంజయ స్వామి దేవస్థానము నందు (కుంట) నందు **21.07.2026**వ తేదిన సాయం కాలము **4.00** గంటలకు దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో బహిరంగ వేలము జరుపబడును. ఆసక్తి గలవారు వేలము నియమములకు లోబడి బహిరంగ వేలములో పాలుగొన్నవలెనని తెలుపడమైనది. మిగిలిన నియమములు కార్యాలయము నందు అడిగి తెలుషుకోనవచ్చును. సెల్ : 9989793906

శ్రీ స్వామి వారి సేవలో....

కే.శ్రీనివాసులు
గ్రేడ్1. కార్యనిర్వహణాధికారి

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి
ప్రమాదభీమా కింద రూ.5 లక్షలు మంజూరు



**వేంపల్లె, జూలై 12 ప్రభాతవార్త:** వెల్డింగ్ పని చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన టిడిపి కుటుంబ సభ్యుడు షేక్ సర్దార్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి భరోసా నిచ్చారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సందర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్డింగ్ పని చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తూ విద్యుత్ షాక్ కి గురై మృతి చెందిన షేక్ సర్దార్ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తామని, అలాగే టిడిపి సభ్యత్వ నమోదు ద్వారా ప్రమాద భీమా కింద రూ.5 లక్షల మంజూరుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా మృతుని భార్య, పిల్లలకు ఆర్థికపరమైన సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరబద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మహమ్మద్, డక్కారమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి

రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ



**సిద్ధవటం, జూలై 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తికావడం ఎంతో సంతోషకరమని రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆదివారం సిద్ధవటం తన స్వగృహంలో ఆయన మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటూ కోలుకుంటున్నారని తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తికావడం జనసేన శ్రేణులతో పాటు అభిమానులకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. భగవంతుని అనుగ్రహంతో పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని, మరింత ఉత్సాహం, శక్తితో తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షి ంచారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని, ప్రజల కోసం ఇదే అంకితభావంతో సేవలు కొనసాగించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**రామాపురం జూలై 12 ప్రభాతవార్త :** మండలంలోని రింగ్ రోడ్డు హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో వ్యక్తి మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఆదివారం సంఘటనా స్థలంలో మృతదేహాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే సిబ్బందితో వెళ్లి పరిశీలించగా మృతుడు పీలేరుకు ప్రభుత్వ ఆసుపత్రిలో డైట్ సప్లై కాంట్రాక్టర్ పనిచేస్తున్న చామంచుల వెంకటరమణ 70 సంవత్సరాలు గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఇతను కుటుంబ ఆర్థిక సమస్యలతో అప్పుడప్పుడు బాధపడుతూ ఇంట్లో నుంచి కనిపించకుండా వచ్చేవాడని గతంలో లాగే ఇప్పుడు కూడా ఇంట్లో చెప్పకుండా వచ్చి ఇక్కడ శవమై కనిపించాడని దీనిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పొట్టిపాడు రోడ్డులో ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి

అభ్యంతర వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. వెంటనే సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలంలోకి వచ్చి ఇరు వర్గాలను శాంతింపజేశారు. ఇరుపక్షాల నాయకులను అక్కడి నుంచి పంపించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. తదనంతరం ఆ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పరిస్థితిని పర్యవేక్షి ంచారు. రోడ్డు నాణ్యతపై ఆరోపణలు, వాటికి అధికార పార్టీ ప్రతిస్పందనతో ప్రొద్దుటూరులో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరగడం చర్చనీయాంశంగా మారింది.

## గంగమ్మ ఆలయాలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి విరాళాలు



**చౌడేపల్లి, జూలై 12 ప్రభాతవార్త** మండలంలోని పలు గంగమ్మ దేవాలయాలకు మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విరాళాలందించారు. పెద్దయల్లకుంట్ల పంచాయతీ చెడుగుట్లపల్లి, ఎ.కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లిల్లోని గంగమ్మ ఆలయాలకు చెరో రూ. 20వేలను మంజూరు చేసారు. మండల వైకాపా అధ్యక్షుడు నాగభూషణరెడ్డి, ఉపాధ్యక్షుడు జంగాలపల్లి వెంకట్రమణ, మహిళా కార్యదర్శి యశోద, సర్పంచుల సంఘ మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, రామనారాయణరెడ్డి, షంషీర్ తదితరులు గ్రామ పెద్దలకందించారు. ఆయా పంచాయతీలకు చెందిన మాజీ సర్పంచులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలికకు గాయాలు

**బోయకొండ(చౌడేపల్లి), జూలై 12 ప్రభాతవార్త** శక్తిక్షేత్రం బోయకొండ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలికకు గాయాలయ్యాయి. మదనపల్లికి చెందిన వర్ష(15) తల్లిదండ్రులతో కలసి కారులో అమ్మవారి దర్శనార్థం వచ్చారు. దర్శనం అయ్యాక సొంత ఊరికి తిరిగి వెళుతుండగా గంగాపురం సమీపంలో వెళుతున్న కారును వెనుకనే మరో కారు ఢీకొన్నది. ఈప్రమాదంలో వర్షకు గాయాలయ్యాయి. గాయపడ్డ బాలికను స్థానికులు 108సేవల ద్వారా మదనపల్లి ఏరియా అసుపత్రికి తరలించారు.

# విద్యా నగర్ లో నీటి కష్టాలు

**నందలూరు, జులై 12 ప్రభాత వార్త :** మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల విద్యానగర్ లో గత వారం రోజులుగా సక్రమంగా పంచాయతీ త్రాగునీరు వదలడం లేదని విద్యానగర్ వాసులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యానగర్ వాసులు మాట్లాడుతూ నీటిని సరఫరా చేసే పంచాయతీ వాటర్ మెన్ సుబ్బయ్య తెల్లవారుజామున 5 గంటలకు వదలవలసిన త్రాగునీరు ఉదయం 11 గంటలకు వదలడంతో ఉద్యోగస్తులు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమయానికి త్రాగునీరు వదలాలని కోరారు.

## గుడిమె రాయప్ప మృతితో పుల్లారెడ్డి పల్లెలో విషాద ఛాయలు

**కలసపాడు, జూలై 12 ప్రభాతవార్త:** పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన గుడిమె రాయప్ప ఆకస్మిక మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ వార్త తెలిసిన వెంటనే మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మృతుని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. దుఃఖ సమయంలో వారికి ధైర్యం చెబుతూ, అంత్యక్రియల నిర్వహణ నిమిత్తం మండల తెలుగు దేశం పార్టీ తరఫున రూ.10,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పామూరు బాలిరెడ్డి, చంద్రగిరి ప్రహ్లాదరెడ్డి, కొత్తకోట సహకార బ్యాంకు చైర్మన్ కల్లూరి దుగ్గిరెడ్డి, మొట్ట చెన్నయ్య, పంచగల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా అంతర్‌జిల్లా ఫుట్‌బాల్ పోటీలు

సెమీఫైనల్‌కు చేరిన నాలుగు జట్లు


హోరాహోరీగా తలపడుతున్న జట్లు

**మదనపల్లె, జులై 12 ప్రభాతవార్త :** మదనపల్లెలో జరుగుతున్న అంతర్‌జిల్లా ఫుట్‌బాల్ పోటీలు ఆదివారం హోరాహోరీగా జరిగాయి. సెమీఫైనల్‌కు కర్నూల్, వైజాగ్, అనంతపురం, ఏలూరు జట్లు చేరుకొన్నట్లు కార్యదర్శి మురళీధర్ తెలిపారు. వశిష్టస్కూల్‌లో జరుగుతున్న ఫుట్‌బాల్ పోటీలను మదనపల్లె స్మైల్ డెంటల్ ఆసుపత్రి డాక్టర్ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా చిత్తూరుపై 1–0తో విజయం సాధించింది. అదే విధంగా కాకినాడ, తిరుపతి, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లా జట్ల మద్య మ్యాచ్ డ్రాగా ముగిశాయి. ఇందులో మొదటి క్వార్టర్ ఫైనల్‌లో కర్నూల్, విజయనగరం జట్ల మద్య మ్యాచ్ జరగగా కర్నూల్ జట్టు 2–1తో విజయనగరంపై విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకొంది. రెండవ క్వార్టర్ ఫైనల్స్‌లో నెల్లూరు–అనంతపురం జట్ల మద్య మ్యాచ్ జరగగా అనంతపురం జట్టు 2–0తో విజయం సాధించి సెమి ఫైనల్స్‌కు చేరింది. లీడ్ మ్యాచ్‌లో గుంటూరు జట్టు 5–0తో నంద్యాల పై విజయం సాధించింది. క్రిష్ణా–విశాఖ జట్ల మద్య మ్యాచ్ జరగగా 2–2గోల్స్‌తో డ్రాగా నిలిచింది. ఎన్‌టిఆర్ కోనసీమ జిల్లా మద్య మ్యాచ్‌లో ఎన్‌టిఆర్ జట్టు 3–1తో విజయం సాధించింది. సోమవారం ఉదయం మొదటి సెమీఫైనల్స్‌లో కర్నూల్–వైజాగ్, రెండవ సెమీఫైన్స్‌లో అనంతపురం–ఏలూరు జట్ల మద్య జరగనున్నది. మద్యాహ్నం ఫైనల్స్ జరగనున్నట్లు కార్యదర్శి మురళీ తెలిపారు. ఈకార్యక్రమంలో మ్యాచ్ కమిషనర్‌గా రెడ్డప్ప, పవన్, హెడ్ శ్రీనివాసులురెడ్డి, కోచ్‌లు, అసోసియేషన్ సభ్యులు చంద్రకళ, కమలేష్, కోశాధికారి నరేష్‌బాబు, మహేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు విజయవంతం చేయాలి

ఎస్.ఐ.ఆర్‌కు మూడు నెలల గడువు పొడిగించాలి
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి
సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మహేష్




**పీలేరు జూలై 12 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని, జూలై 31, ఆగస్టు 1, 2 తేదీలలో పీలేరు లో జరుగుతున్న సీపీఐ నిర్వహించే జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు మరియు ప్రజా ఉద్యమాలను విజయవంతం చేయాలని సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మహేష్ పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ పీలేరు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నర్సింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ జూలై 31, ఆగస్టు 1, 2 తేదీలలో పీలేరులో నిర్వహించే సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు పార్టీ కార్యకర్తలకు సిద్ధాంతపరమైన అవగాహన, ప్రజా ఉద్యమాల నిర్మాణానికి దిశానిర్దేశం చేసే ముఖ్యమైన వేదిక అని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఆగస్టు 6 నుంచి 15వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యలపై నిర్వహించే పాదయాత్రలను విజయవంతం చేయాలని, తాగునీరు, సాగునీరు, ఉపాధి, రహదారులు, విద్య, వైద్యం, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియకు కేవలం పరిమిత గడువు ఇవ్వడం వల్ల అనేక మంది అర్హులైన ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే దిశగా ఎస్.ఐ.ఆర్‌కు కనీసం మూడు నెలల గడువు పొడిగించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న కడప–బెంగళూరు రైల్వే లైన్ పనులను వేగవంతం చేసి, వెంటనే పూర్తి చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ రైల్వే మార్గం ఏర్పడితే రాయలసీమ ప్రాంత అభివృద్ధికి, ఉపాధి అవకాశాల పెరుగుదలకు, పారిశ్రామిక ప్రగతికి గణనీయమైన ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ ప్రధాన లక్ష్యమని, ప్రజలతో కలిసి ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని మహేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్దన్, సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్,సహాయ కార్యదర్శి నర్సింహులు ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యురాలు కవిత, యశోదమ్మ, బేబీ, దామోదర్, తరుణ్,వేళాయుదం, రఘునాథ్ రెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో డొనేషన్ల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి దారుణం

సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తేవాలి
ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ



**పీలేరు, జూలై 12 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కె.వి.పల్లి మండలం, గ్యారంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి నాగార్జున నుంచి టీసీ ఇచ్చే సమయంలో డొనేషన్ పేరుతో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే నిష్పాక్షి కంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ విడుదల చేసిన వివరణలోనే, విద్యార్థి ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో 10వ తరగతి పరీక్ష ఫీజును ప్రధానోపాధ్యాయురాలే చెల్లించారని పేర్కొన్నారు. ఒకవైపు విద్యార్థి ఆర్థికంగా బలహీనుడని అంగీకరిస్తూ, మరోవైపు అదే విద్యార్థిని పాఠశాల అభివృద్ధి పేరుతో డొనేషన్ ఇవ్వాలని అడగడం అనేక సందేహాలకు తావిస్తోంది.టీసీ కోసం వచ్చిన విద్యార్థిని అదే సమయంలో డొనేషన్ అడిగితే, అది పూర్తిగా స్వచ్ఛంద విరాళమని ఎలా చెప్పగలం? విద్యార్థి తన సర్టిఫికెట్ కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో డబ్బులు ఇచ్చి ఉంటే, అది నిజంగా స్వచ్ఛంద విరాళమా లేదా ఒత్తిడితో ఇచ్చిన మొత్తమా అన్నది సమగ్ర విచారణలో తేల్చాలి.పాఠశాల యాజమాన్య కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని చెబితే, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నుంచి డబ్బులు సేకరించే అధికారం ఎవరికి ఉంది? డబ్బులు ఎవరు సేకరించారు? అధికారిక రసీదులు ఇచ్చారా? ఏ ఖాతాలో జమ చేశారు? సంబంధిత తీర్మానం ఏమిటి? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. ఈ ఘటనలో మరో ఆందోళనకర విషయం ఏమిటంటే, విద్యార్థి తనపై జరిగిన అన్యాయం గురించి మాట్లాడిన తర్వాత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ విడుదల చేసిన వివరణలో విద్యార్థి వ్యక్తిత్వం, ప్రవర్తనపై వ్యాఖ్యలు చేయడం ఎన్.ఎస్.యూ.ఐ విద్యార్థి సంఘం దీనిని తీవ్రంగా ఖండిస్తోంది. ఒక మైనర్ విద్యార్థిపై బహిరంగంగా వ్యక్తిగత ఆరోపణలు చేయడం ఏమాత్రం సమంజసం కాదు. ముఖ్యంగా తండ్రిని కోల్పోయి, ఆర్థికంగా వెనుకబడిన దళిత కుటుంబానికి చెందిన విద్యార్థి గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అతని గౌరవాన్ని, మానసిక స్థితిని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఈ అంశాన్ని కూడా అధికారులు విచారణలో భాగంగా తీసుకోవాలి. అందువల్ల జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ ఘటనపై న్యాయబద్ధమైన, నిష్పాక్షి క, పారదర్శక విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి. ఒకవేళ ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, భవిష్యత్తులో ఏ విద్యార్థి కూడా టీసీ లేదా ఇతర సేవల కోసం ఎలాంటి ఆర్థిక ఒత్తిడికి గురికాకుండా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

# భూమి నిజమైన హక్కుదారులం మేమే

పూర్తి విచారణ తర్వాతే అధికారులు నిర్ణయం తీసుకోవాలి
రికార్డుల ప్రకారమే భూమి మాదేనని స్పష్టం
టీడీపీ జిల్లా మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు రహంతుల్లా


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రహంతుల్లా

**పులివెందుల, జూలై 12 , ప్రభాత వార్త :** పులివెందుల మున్సిపల్ పరిధిలోని కె. వెలమవారి పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 348 ఏ,349 ఏ లో 2.96 ఎకరాల భూమి అసలు విక్రయ దారులం మేము అని పూర్తి విచారణ తర్వాతే అధికారులు నిర్ణయం తీసుకోవాలి అని ప్రాథమికంగా భూమి మాదే అని స్పష్టం అయింది అని టీడీపీ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రహంతుల్లా పేర్కొన్నారు. ఆదివారం పులివెందులలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ కడప పార్లమెంట్ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు రహంతుల్లా భూ వివాదంపై తమ వాదనను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివాదాస్పద భూమి తమదేనని, దీనికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అధికారులు పూర్తి స్థాయిలో విచారణ నిర్వహిస్తున్నందున ఇప్పటి వరకు తాము ఎలాంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడలేదని చెప్పారు. గత 16 సంవత్సరాలుగా భూమిపై న్యాయం కోసం పోరాడుతున్నామని పేర్కొన్నారు. భూమి అసలు పట్టాదారుడు సయ్యద్ హుస్సేన్‌కు 1954లో ప్రభుత్వం డిపట్టా మంజూరు చేసిందని, అనంతరం 1966లో ఒతురు ఇమామ్ సాబ్‌కు రూ.1,000కు 99 సంవత్సరాల లీజుకు ఇచ్చినట్లు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డులు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో సయ్యద్ హుస్సేన్ బదిలీలపై ఇతర ప్రాంతాలకు వెళ్లారని, ఆ సమయంలో భూమిని లీజుకు ఇచ్చారని తెలిపారు.తరువాత ఇమామ్ సాబ్ మరణించగా, అదే గ్రామానికి చెందిన గాండ్లపెంట బాబులు భూమికి సంబంధించిన రికార్డులు సృష్టించుకుని క్రయవిక్రయాలు చేశారని ఆరోపించారు. అనంతరం సయ్యద్ హుస్సేన్ కుమారులకు అసలు పత్రాలు లభించడంతో సంబంధిత అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ఘటనపై స్పందిస్తూ, తమపై దాడి ఆరోపణలు చేసిన రమణారెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. తాము ఎలాంటి దాడికి పాల్పడలేదని, భూమికి సంబంధించిన రికార్డులు తమ వద్ద ఉన్నందున సాగు చేయవద్దని చెప్పడానికి మాత్రమే వెళ్లామని తెలిపారు.రమణారెడ్డి భారత కిసాన్ సంఘ్ సభ్యత్వాన్ని అడ్డుపెట్టుకుని భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో గాండ్లపెంట బాబులు కూడా భూమి తనది కాదని, యజమానులు లేని సమయంలో సాగు చేసి రికార్డులు సృష్టించి విక్రయించానని ప్రకటన ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ భూ వివాదంలో టీడీపీ నాయకుల జోక్యం లేదని, రెవెన్యూ రికార్డులను పరిశీలించిన అధికారులు భూమి తమదేనని ప్రాథమికంగా నిర్ధారించారని రహంతుల్లా పేర్కొన్నారు.

# సోమవారం నుంచి విద్యుత్ బిల్లుల చెల్లింపులు పూర్తిగా డిజిటల్ ద్వారానే

**మైదుకూరు, జూలై 12: ప్రభాతవార్త:** మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల విద్యుత్ వినియోగదారులు ఈ నెల 13వ తేదీ (సోమవారం) నుంచి విద్యుత్ బిల్లులను 100 శాతం డిజిటల్ విధానంలోనే చెల్లించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహిస్తూ ఈ నిర్ణయం అమల్లోకి తీసుకొచ్చినట్లు సబ్ డివిజన్ అధికారి శ్రీకాంత్ వెల్లడించారు. ప్రజల సౌకర్యార్థం తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యుత్ కార్యాలయాల వద్ద క్యూల్లో నిలబడాల్సిన అవసరం ఉండదని, సమయం ఆదా కావడంతో పాటు నగదు లావాదేవీల్లో జరిగే అవకతవకలకు కూడా అడ్డుకట్ట పడుతుందని తెలిపారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాల గృహ వినియోగదారులు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు సహా అందరూ ఇకపై డిజిటల్ చెల్లింపుల ద్వారానే విద్యుత్ బిల్లులు చెల్లించాలని సూచించారు. డిజిటల్ చెల్లింపులపై ఏవైనా సందేహాలు ఉంటే సమీపంలోని ఫీల్డ్ అధికారులు, రెవెన్యూ సిబ్బందిని సంప్రదించాలని, అనధికార వ్యక్తులు లేదా మోసగాళ్లను నమ్మవద్దని సబ్ డివిజన్ అధికారి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని శివాలయంలో ప్రత్యేక పూజలు



**రామాపురం జులై 12 ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శనివారం కుడి భుజానికి ముంబైలో శస్త్రచికిత్స చేయించుకోవడం జరిగిందని ఆయశస్త్ర చికిత్స అనంతరం ఆయన త్వరగా కోలుకుని ప్రజాసేవలోనూ, రాష్ట్ర అభివృద్ధిలోనూ మరింత ఉత్సాహంతో తన యొక్క సేవలను కొనసాగించాలని జనసేన పార్టీ నాయకుడు పప్పి రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాయచోటి జనసేన పార్టీ తరపున మండల పరిధిలో ఎంతో విశిష్టత కలిగిన హసనపురం "శివాలయం" లో ప్రజల కోసం పుట్టిన ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ గోత్ర నామాలపై అర్చన మరియు ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలతో పాటు రుద్రాభిషేకం, పాలాభిషేకం, నెయ్యాభిషేకం చేయించిన నియోజకవర్గ జనసేన ముఖ్య నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి చేయించారు. ఈ పూజా కార్యక్రమాలలో జనసేన వీర మహిళ పద్మావతి, జనసేన నాయకులు ప్రదీప్, ఏఎంసి డైరెక్టర్ కొండ,సంజీవ, వీరేంద్ర, నరసింహులు, చింతల దినేష్, రమేష్, అశోక్, చంద్రబాబు, నాని, చిన్నారి జయరాం, బుడ్డా నాగభూషణం, నిమ్మనపల్లి పవన్ కుమార్, రెడ్డి ప్రసాద్ నాయుడు, నాగేంద్ర, బాదుల్లా, గేట్ బాబ్జి, పటాన్ మహమ్మద్ అలీ, రాఘవ, విజయ్,వెంకటేష్ గార్లు మరియు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులు పోస్టల్ ఖాతా చేసుకోండి

**పీలేరు, జూలై 12 ప్రభాతవార్త:** మండలంలోని ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు పోస్టల్ ఖాతా తెరవాలని ఏఎన్ డబ్ల్యూవో కృష్ణ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరుతో మాట్లాడుతూ సోమవారం (నేడు) జూనియర్ కళాశాలలో తపాలా శాఖ ఆధ్వర్యంలో అకౌంట్ల ప్రారంభానికి ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం డబ్బులు విద్యార్థిని విద్యార్థుల పోస్టల్ ఖాతా నందు జమ అవుతాయని చెప్పారు. విద్యార్థులు ఆధార్ కార్డు, పాస్పోర్టు సైజు ఫోటోలు, రూ.200 తో ఖాతా తెరవాలని కోరారు.

# సిగా వర్కర్ల యూనియన్ వల్ల కార్మికులకు మరింత భద్రత కల్పించాలి

త్రీ టౌన్ సిఐ రామాంజనేయుడు



**ప్రొద్దుటూరు, జులై 12, ప్రభాతవార్త** స్టీల్, ఐరన్, గ్లాస్, అల్యూమినియం (సిగా) వర్కర్లు యూనియన్ వల్ల కార్మికులకు మరింత భద్రత కల్పించాలని త్రీ టౌన్ సీఐ రామాంజ నేయుడు సూచించారు. ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని శివశంకర షాపింగ్ మాల్‌లో ఏర్పాటు చేసిన సిగా వర్కర్స్ యూనియన్ కార్మికుల నూతన కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సిగా వర్కర్లు అంతా ఏకతాటిపైకి వచ్చి యూనియన్‌గా ఏర్పాటు కావడం శుభపరిణామమన్నారు. యూనియన్ సేవలను వర్కర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూనియన్ అధ్యక్షుడు దస్తగిరి మాట్లాడుతూ ప్రమాదకర మైన పనులు నిర్వహించే స్టీల్, ఐరన్, గ్లాస్, అల్యూమినియం వర్కర్లు దురదృష్టవశాత్తు ప్రమాదాలకు గురైతే వారి హక్కులు, భద్రత కోసం యూనియన్ తరఫున పోరాటం చేస్తామని తెలిపారు. యజమానుల సహకారంతోనే వర్కర్ల జీవనోపాధి కొనసాగు తుందని, ప్రతి ఒక్కరూ యజమానులను ఇబ్బంది పెట్టకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు విజయకుమార్, వల్లీ, శ్రీహరి, సుబ్బరాయుడు తదితర యూనియన్ సభ్యులు, వర్కర్లు పాల్గొన్నారు.

# శక్తిక్షేత్రంలో భక్తుల సందడి



**బోయకొండ(చౌడేపల్లి), జూలై 12 ప్రభాతవార్త** శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసి పోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూలైన్లలో యాత్రీకుల రద్దీ కనిపించింది. కొండ దినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేకాభిషేకం, అలంకరణ నిర్వహించారు. రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. యాత్రీకులతో ఆలయ ప్రాంగణం గంగమ్మ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, అధికార, అర్చక సిబ్బంది భక్తులకు సేవలందించారు. సామాన్య భక్తులకు పెద్దపీట : అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చే సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తామని ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం అన్నారు. క్యూలైన్లు, డార్మెంటరీ భవన సముదాయం, ఉచిత ప్రసాద వినియోగం వంటి ప్రాంతాల్లో ఆయన భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గర్భాలయంలో క్యూలైన్ల ప్రక్షాళన మూలంగా భక్తులు ఎలాంటి తోపులాటలూ లేకుండా అమ్మవారి దర్శనభాగ్యం కల్గుతోందని ఆయన అన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ఆటో కారు బోల్తా : తప్పిన ప్రమాదం



**చౌడేపల్లి, జూలై 12 ప్రభాతవార్త** వేర్వేరు ప్రమాదాల్లో ఆటో, కారు బోల్తా పడటంతో ఎలాంటి నష్టం జరగకుండా బయటపడ్డారు. శక్తిక్షేత్రం బోయకొండకు వచ్చి తిరుగ ప్రయాణంలో బోయకొండ నుంచి మదనపల్లికి వెళుతున్న కారు పక్షిరాజపురం వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. అదే విధంగా బయపల్లి–చిన్నఓబనంపల్లి మార్గ మద్య లోగల మలుపు నందు ఆటో బోల్తా పడింది. ఆయా ప్రమాదాల్లో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకొన్నారు.

# లోపట్నూతలలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీటెక్ రవి

నాలుగేళ్ల చిన్నారి నిత్విక మృతి కుటుంబానికి తీరని లోటు
అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా



**పులివెందుల, జూలై 12 ప్రభాతవార్త :** నియోజక వర్గ పరిధిలోని లింగాల మండలం లోప ట్నూతల గ్రామానికి చెందిన రామాచారి–సృజన దంపతుల నాలుగేళ్ల కుమార్తె నిత్విక గత నెల నీటి డ్రమ్‌లో పడి మృతిచెందిన ఘటన నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆదివారం బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించారు.ఈ సందర్భంగా చిన్నారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఆయన, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. నిత్విక మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు.అనంతరం చిన్నారి నిత్విక ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ సంజీవరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాలలో అర్చకులను, పరిచారకులను నియమించండి

భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



వేంపల్లె జూలై 12 ప్రభాతవార్త: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలలో అర్చకులను పరిచారకులను నియమించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కడప సుభాష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేవస్థానానికి వందకోట్ల మేర ఆస్తులు ఉండి ఏటా కోటి రూపాయల ఆదాయం వస్తా ఉన్న ఆలయాలలో అర్చకులను, పరిచారకులను నియమయించుకపోవడంలో జాప్యం తగదని అన్నారు. హిందువుల మనోభావాలను గౌరవించి ఆలయాలలో జరిగే సేవలు, దర్శన వేళలు సూచించే సూచిక బోర్డులు, భక్తులకు అందుబాటులో అర్చకులు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరగా ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఒక నెల లోపు అర్చకులను నియమించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## సర్ పై స్పెషల్ డ్రైవ్



గాలివీడు.జూలై.12. ప్రభాతవార్త: ఓటరు జాబితా సవరణ పై స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిశీలించడమైనదని ఆర్.వి. భవానీ శంకర్ తెలిపారు.ఆదివారం బోర్డెడ్ గారి పల్లె,నులివీడు లలో జరుగుతున్న ఓటర్ పరిశీలన కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు.నిజమైన ప్రతి ఓటరు ఓటు హక్కు కల్పించడం మరణించిన వారిని,డబుల్ ఎంట్రీ లను ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించడం జరుగు తుందన్నారు. తప్పులు లేని ఓటర్ జాబితా ను రూపొందించడమే ప్రభుత్వం ప్రధాన ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఎల్. ఓ.లు హేమావతి, గణేష్,సఫాయతుల్లా, బి.ఎల్.ఏ.లు నాగేశ్వర రావు, మహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు

## శ్రీవారి చక్రస్నానంతో ఘనంగా ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి





అలాగే సాయంత్రం వేద మంత్రోచ్చారణతో శ్రీ మహ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి పుష్ప యాగ మహోత్సవాన్ని అత్యం త వైభవోపేతంగా నిర్వ హి ంచారు. మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, మహా మంగళహారతి నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదా లతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు వివిధ రకాల ప్రత్యేక పోదా అంగరంగ వైభవంగా స్వామివారికి పుష్పయాగం కార్యక్రమాన్ని కనుల పండగ వివరించారు, పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి పుష్పాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాతన బోయిన వెంకటసుబ్బయ్య మాదాపూర్ వెంకటరమణ బిజెళ్ల రమణయ్య, గంగిరెడ్డి, మాలే పెంచల్ రెడ్డి, పుల్లారెడ్డి, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ పబ్బతి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు కే సుబ్బారావు, సెక్రెటరీ సి.వి నాగేశ్వరరావు, పూర్వ ఏసన్నలగడ్డ సుధాకర్ తుమ్మలపెంట సురేష్, బాబు, బండారు సురేష్ బాబు, సత్తారు జగదీష్ పలువురు ప్రముఖులు,దాతలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్-2026పై సమావేశాలు..

పెండ్లిమర్రి, జూలై 12, ప్రభాతవార్త: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ–2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బీఎల్ఓలు మరియు బీఎల్ఏలు సమన్వయ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. పంచాయతీ అభివృద్ధి అధికారులు తమ పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీలో నిర్వహించిన సమావేశాల వివరాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేసేందుకు సోమవారం ఉదయం నుంచే టామ్‌టం, మైకెసెట్ మరియు ఇతర స్థానిక ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో సమావేశాలకు హాజరయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు వివరాలను సరిచేసుకోవడం ద్వారా ఖచ్చితమైన పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో భాగస్వాములు కావాలని ఎన్నికల అధికారులు కోరుతున్నారు.

## అగస్త్యేశ్వరాలయంలో మాస శివరాత్రి వేడుకలు


ప్రొద్దుటూరు అర్బన్, జులై 12 ప్రభాత వార్త

ప్రొద్దుటూరు శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 6 గంటలకు విశేష గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉపదేవత, రుద్ర హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల ఆర్జిత కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ కే.వి. రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల పర్యవేక్షణలో అర్చక స్వాముల బృందం ఆధ్వర్యంలో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి.



# కాపునాడు నూతన కమిటీ నియామకం

పీలేరు జూలై 12 ప్రభాతవార్త: పీలేరుకాపునాడు కమిటీని స్థానిక రాయల్ రెసిడెన్సి పీలేరులో కాపునాడు పీలేరు మండల కమిటీ కార్యవర్గ సభ్యుల నియామక కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపునాడు అడహోక్ సభ్యులు శ్రీమతి పిల్లా శ్రీదేవి ప్రసంగిస్తూ తమ తండ్రిగారైన పిల్లా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ కాపునాడు కాపు సంక్షేమ సంఘం ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘం ద్వారా కాపు సామాజిక, ఆర్థిక, విద్యా వైద్య, రాజకీయ పరంగా ఎన్నో ఉద్యమాలను చేపట్టారని వివరించారు. ఇందులో భాగంగా గత నెల పీలేరు నియోజకవర్గ కాపునాడు కమిటీ నియామకం జరిపారు. దానికి అనుబంధంగా పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కూడా కాపునాడు కమిటీలను నియామకం చేపట్టాలని నిర్ణయించారు. ఆ మేరకు మొట్టమొదటగా పీలేరు మండలం కాపునాడు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని ఆదివారం అందరి చేత ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కూరాకుల ఆంజనేయ కుమార్ ప్రసంగిస్తూ కాపులు రాజకీయంగా బలోపేతం చెందాలని ఉపదేశించారు. అలాగే ఎన్నికైన పీలేరు మండలం కమిటీకి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. పీలేరు నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడు పసుపులేటి లక్ష్మీ ్మకర రాయల్ గారు మాట్లాడుతూ కాపులందరూ సామాజికంగా ఏకమవ్వాలని అందుకోసం పీలేరు నియోజకవర్గం లోని 6 మండలాల్లో కాపునాడు మండల కమిటీలను త్వరలోనే నియామకాలు చేపడతారని విన్నవించారు. పీలేరు బలిజ సంఘం నాయకులు పోతంశెట్టి రమేష్ మాట్లాడుతూ బలిజలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించేలా రాష్ట్రంలోని బలిజ సంఘాలు అన్నీ కూడా కృషి చేయాలని కోరారు. పీలేరు మండల కాపునాడు అధ్యక్షుడు పర్వతాల మల్లికార్జున రాయల్ , పీలేరు మండల కాపునాడు ప్రధాన కార్యదర్శి జ్ఞానం గారి హరీష్ ,కోశాధికారి దూది నరేశ్ గార్లుమాట్లాడుతూ పీలేరు బలిజ పెద్దలుతమపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలోనే పీలేరు మండలంలోని గ్రామస్థాయిలో కూడా కమిటీల నియామకం చేపట్టి బలిజలందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.పీలేరు నియోజకవర్గ కాపు నాడు గౌరవాధ్యక్షులు డా.వి.రామచంద్ర మాట్లాడుతుసమాజంలో బలిజలు కాపులు ఎదుర్కొంటున్న సామాజిక ఇబ్బందులైన పెరిక బలిజ కుల ధృవీకరణ పత్రాలు,సాగించటం,పీలేరులో శ్రీ కృష్ణ దేవరాయలు విగ్రహ ఏర్పాటు,కాపు భవన ,కళ్యాణ మండపంల కొరకు స్థలం వంటి సాధించేందుకుకృషి చెయ్యాలని కోరారు. పీలేరులోని బలిజ సభ్యులందరూ మాట్లాడుతూ బలిజలు అందరూ కూడా సామాజికంగా ఆర్థికంగా విద్యా వైద్య రాజకీయపరంగా అందరూ సమిష్టిగా ఎదగాలని అందుకోసం రాష్ట్రంలోని బలిజ,కాపు, తెగల కాపులందరూ ఏకతాటిపైకి రావాలని సందేశం ఇచ్చారు. పీలేరు మండలంలోని వైద్య వృత్తికి చెందిన డాక్టర్ ఎర్రం శెట్టి పవన్ కుమార్ , డాక్టర్ మోకాటి ఉదయ్ కుమార్ ఫిజియోథెరపిస్ట్ రాగ్గారి పృధ్వి మాట్లాడుతూ ఇవాళ ఎన్నికైన పీలేరు మండల కాపునాడు కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ పీలేరు మండలంలోని కాపు కులస్తులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర కాపునాడు పెద్దలు ఆంజనేయ కుమార్, పిల్లా శ్రీదేవి , పీలేరు నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మీ ్మకర రాయల్ పీలేరు మండల కమిటీ సభ్యులను పేరుపేరునా పరిచయం చేసికమిటీ నియామక పత్రాలను అందించారు. పీలేరు మండల కాపునాడు గౌరవ అధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకట రమణ భవిష్యత్ కార్యాచరణలను ప్రకటించినారు. ఈ కమిటీ పరిచయ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో బలిజ బంధువులు కులపెద్దలు,పాల్గొన్నారు.



కాపునాడు నూతన కమిటీ నియామకం అందజేస్తున్న దృశ్యం

# బి.కొత్తకోటలో ఘనంగా కెంపేగౌడ్ జయంతి ఉత్సవాలు

### కెంపేగౌడ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి
### సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాల్‌గౌడ్

మదనపల్లె, జులై 12 ప్రభాతవార్త : మొరుసుకాపుల ఆరాధ్యదైవంగా ఉంటున్న కెంపేగౌడ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాల్‌గౌడ్ తెలిపారు. ఆదివారం తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని బి.కొత్తకోటలో మొరుసుకాపుసంఘం ఆధ్వర్యంలో కెంపేగౌడ్ 517వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పిటిఎం రోడ్డు నుంచి జ్యోతిచౌక్‌మీదుగా పంక్షన్‌హాలు వరకు నియోజకవర్గ నలుమూలల నుండి మొరుసుకాపులు వేలాదిగా తరలి వచ్చి బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. జై మొరుసుకాపు అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. బైక్‌ర్యాలీ బి.కొత్తకోటలో పెద్దఎత్తున జరగడంతో మొరుసుకాపుల సత్తా చాటుకొన్నట్లు తెలిసింది. అనంతరం బెంగుళూరు రోడ్డు ఆదం పంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దఎత్తున మొరుసుకాపులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాల్‌గౌడ్, శ్రీనివాసపురం ఎమ్మెల్యే వెంకటశివారెడ్డి, కర్నాటక రాష్ట్ర మొరుసుకాపు సంఘం కార్యదర్శి కోనప్పరెడ్డిలు హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వళన చేసి కెంపేగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మాట్లాడుతూ మొరుసుకాపులు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, రాజకీయ రంగాల్లో రాణించినపుడే పురోగతి ఉంటుందన్నారు.



మెమొంటోలతో సత్కరిస్తున్న దృశ్యం

మొరుసుకాపులు అందరూ సామాజిక సేవారంగాల్లో కూడా రాణించాలన్నారు. సమాజంలో గుర్తింపు రావాలంటే విద్య, వైద్యంతోనే అన్నారు. సేవా గుణాలు ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. అనంతరం కెంపేగౌడ జయంతి ఉత్సవాలకు హాజరైన వారికి భోజన వసతి కల్పించారు. పెద్దఎత్తున బాణ సంచా, ప్లెక్సీలు ఏర్పాటు చేయడంతో బి.కొత్తకోటలో మొరుసుకాపులకు పండగ వాతావరణం నెలకొంది. అనంతరం ముఖ్య అతిధులకు మొరుసుకాపు సంఘం నాయకులు శాలువతో సత్కరించి మెమోంటోను అందజేశారు.

# పులివెందులలో అంతర్‌జిల్లా షూటింగ్ బాల్ పోటీలు ముగింపు

### బాలుర విభాగంలో పల్నాడు, బాలికల విభాగంలో అనంతపురం జట్లు విజేతలు

పులివెందుల, జూలై 12 ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో పులివెందుల వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి అంతర్‌జిల్లా షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్ ఆదివారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శాంతిలాల్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షూటింగ్ బాల్ క్రీడ ఉత్తర భారతదేశం నుంచి దక్షి ణ భారతదేశానికి విస్తరిస్తూ రోజురోజుకు ప్రజాదరణ పొందుతోందని పేర్కొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న కోలా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని, ఇటువంటి క్రీడా పోటీల నిర్వహణకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.పోటీల్లో రాష్ట్రం లోని 17 జిల్లాలకు చెందిన జట్లు పాల్గొని ప్రతిభ కనబర్చాయి.బాలుర విభాగం లో పల్నాడు జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో ఎన్టీఆర్ జిల్లా



తృతీయ స్థానం ఏలూరు జిల్లాలు నిలిచాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానం అనంతపురం జిల్లా సాధించగా ద్వితీయ స్థానంలో నెల్లూరు జిల్లా తృతీయ స్థానంలో చిత్తూరు జిల్లా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరశురా ముడు, శాప్ పరిశీలకుడు గౌస్ బాషా, టోర్నీ కమిటీ సభ్యులు అనిల్ కుమార్, శౌరి కుమార్, మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీ కాలువకు నీరు వచ్చేనా?.. పంటలు సాగు అయ్యేనా?

దువ్వూరు, జూలై 12, ప్రభాతవార్త: కడప జిల్లాకు ప్రధాన నీటి వనరు అయిన కేసి కాలువకు నీరు వచ్చేనా.. పంటలు సాగు అయ్యేనా అనే ప్రశ్నతో రైతులు ఎదురు చూస్తున్నారు. వివరాల్లోకి వెళితే...గత ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో భారీ వర్షాలు కురిశాయి. దీంతో శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు రావడంతో జూలై 2వ వారంలోనే నీటిని విడుదల చేశారు. అయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ఆశించిన మేరకు వర్షాలు లేకపోవడం అలాగే శ్రీశైలం ప్రాజెక్టు పై ప్రాంతాల్లో కూడా సరైన వర్షాలు లేకపోవడంతో శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు రాలేదు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఇంకా వర్షాలు లేకపోవడంతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. గత ఏడాది మే నెలలో 178 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు కాగా అలాగే జూన్ నెలలో 69 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఈ ఏడాదిలో మేలో 68 మిల్లీమీటర్ల వర్షపాతం కురవగా ప్రస్తుతం జూన్ నెలలో 30 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జూలై నెల 10వ తేదీ వరకు ఎటువంటి వర్షపాతం లేదు. దీంతో కేసి కాలువ ప్రాంతంలో పంటల సాగు అవుతాయా లేదా అనే ప్రశ్న ఉదయిస్తుంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు రావాలంటే ముందుగా ఆల్మట్టి, నారాయణ పూర్ జూరాల ప్రాజెక్ట నుండి శ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు రావాల్సి ఉంది. అయితే ప్రస్తుతం ఆ ప్రాజెక్టులలోకి కేవలం ఆల్మట్టిలోకి మాత్రమే సుమారు 70 వేల క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆ విధంగా నీరు వస్తే ఆ ప్రాజెక్టులోకి చేరితే సుమారు 20 రోజులు పడుతుందని ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు. సక్రమంగా పై ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే ఈనెల చివరికి శ్రీశైలం ప్రాజెక్టుకు అంతో ఇంతో నీరు వస్తుందని తెలుపుతున్నారు. పూర్తిగా శ్రీశైలం ప్రాజెక్ట నిండిన తర్వాతనే కడప జిల్లాలోని కేసి కాలువకు నీరు వచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితులలో సుమారు శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు రావాలంటే అక్కడ భారీ



వర్షాలు కురిస్తే తప్ప నెల రోజుల తర్వాత నీరు వచ్చే అవకాశం ఉంది. కేసీ కాలువ కింద దువ్వూరు మండలంలో 10వేల ఎకరాలు, కడప జిల్లా వ్యాప్తంగా సుమారు 75వేల ఎకరాలు ఉంది. 75 వేల ఎకరాలకు సాగునీరు అందించే కేసీ కాలువకు నీరు రాకపోతే రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుంది. ప్రస్తుతానికి కేసీ కాలువ కింద ఉన్న ఆయకట్టు భూముల్లో సేద్యాలు చేసి జీలుగా, పెసర, మినుము వంటి పచ్చరొట్ట ఎరువులను సాగు చేశారు. నీరు వస్తుందనే ఆశతో రైతులు ఉన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను చూస్తే ఎల్నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నాయని అందువల్ల వర్షాలు తక్కువగా ఉంటాయని, డ్యాములలోకి నీరు వచ్చే పరిస్థితి ఉండదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కేసీకాలువ రైతులు తొందరపడి బోర్ల కింద, ఆయకట్టు కింద వరి నాట్లు వేసుకోవద్దని నీరు వచ్చే పరిస్థితిని బట్టి పంటలు సాగు చేసుకోవాలని తెలుపుతున్నారు. ఎక్కువగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇచ్చుకోవాలని తెలుపుతున్నారు. అయితే కేసీ రైతులు మాత్రం కేసి కాలువకు నీరు ఎలాగైనా వస్తుందనే ఆశతో ఉన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి వర్షాలు వచ్చి కేసీ కాలువకు నీరు రావాలని ఆశిద్దాం.

# ఏకశిలానగర ఒంటిమిట్ట క్షేత్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి చేయడం ఒంటిమిట్ట ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. సీతారామ కళ్యాణోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి ఒంటిమిట్ట డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి ఒంటిమిట్టను గొప్ప పుణ్యక్షేత్రంగా మార్చాలంటూ ఆదేశాలు ఇవ్వడం ఎంతో శుభ పరిణామం అన్నారు. త్వరలో పూర్తికానున్న ఎక్స్‌ప్రెస్ హైవే వెంబడి స్పెషల్ ఎకనామికల్ జోన్లు తీసుకువచ్చి ప్రపంచస్థాయి కర్మాగారాలు ఇక్కడ ఏర్పాటుచేసి ప్రజల వలసలు నివారించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మోదుగుల. పెంచలయ్య సూచనల మేరకు ఒంటిమిట్ట క్షేత్రంలో108 అడుగుల జాంబవంతుని విగ్రహంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహం, రత్న సభాపతి విగ్రహం ఏర్పాటు చేసి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణం చేపట్టి ఒంటిమిట్టలో ఆధ్యాత్మికత మరింత వెల్లివిరిసే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.రత్న సభాపతి సేవలను గుర్తు చేసుకుంటూ త్వరలోనే రాజంపేటలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన సభా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల. నరసింహారెడ్డి, కొత్తపల్లి. బొబ్బిలిరాయుడు, ఎస్.వెంకటరమణ, తదితర నాయకులు ఉన్నారు.

## 10 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరిక



రామాపురం జులై 12 ప్రభాతవార్త: మండలం లోని కల్పనాయుని చెరువు పంచాయతీ పరిధిలోని గాలంగుండ్లపల్లి గ్రామానికి చెందిన పది కుటుంబాలు దిలీప్ యాదవ్ ఆదివారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన !! క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, ప్రజాసేవా నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ మంత్రి గారి సమక్షంలో టిడిప కండువా కప్పుకుని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అభిమానం, విశ్వాసమే తెలుగుదేశం పార్టీకి నిజమైన బలమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా టీడీపీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని, ప్రజాసేవలో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. టిడిపిలో చేరిన వారిని చల్లపల్లి చలపతి, రామసుబ్బయ్య, దుర్గాప్రసాద్, విష్ణు, శ్రీరాములు, పూజలయ్య మరి కొంతమంది నాయకులు టిడిపిలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, మండల నాయకుడు వెంకటరామిరెడ్డి, గ్రామ టీడీపీ నాయకుడు చరసాల దిలీప్ యాదవ్ , స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఫోటో మంత్రి సమక్షంలో వైసిపి నుండి టిడిపిలోకి చేరిన నాయకులు.

## మొదటిసారి ప్రొద్దుటూరులో నితాయి గౌరసుందర్ రథయాత్ర



ప్రొద్దుటూరు అర్బన్ , జులై 12 ప్రభాతవార్త: ప్రొద్దుటూరు చరిత్రలో తొలిసారిగా శ్రీశ్రీ నితాయి గౌరసుందర్ మహా రథ యాత్ర నిర్వహించేందుకు ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలకు రథయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇస్కాన్ పూర్వ ఆచార్యులలో ప్రముఖులైన శ్రీల భక్తివినోద్ ఠాకూర్ తిరోభావ తిథి సందర్భంగా, అలాగే ఇస్కాన్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన డైమండ్ జూబిలీ ఉత్సవాల్లో భాగంగా ఈ రథయాత్రను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రథయాత్ర పట్టణంలోని మైదుకూరు రోడ్డు వస్త్రభారతి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమై శివాలయం సర్కిల్ మీదుగా ఇస్కాన్ మందిరం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ మహోత్సవంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ భగవద్గీత ప్రచారకులు శ్రీమాన్ ప్రణవానంద ప్రభుజీ ప్రత్యేక అతిథిగా పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించనున్నారు. భక్తులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రథయాత్రలో పాల్గొని మహాప్రసాదాన్ని స్వీకరించాలని ఇస్కాన్ ప్రొద్దుటూరు ప్రతినిధులు కోరారు. మరిన్ని వివరాలకు 9959 810372, 8179065006 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో ఇస్కాన్ ప్రతినిధులు వసుమన వెంకటేశ దాసు, యుధిష్టర గోవింద దాస్, యశోమతి నందన దాస్ పాల్గొని రథయాత్ర వివరాలను వెల్లడించారు.

# దండోరా జెండా ఆవిష్కరణ



జమ్మలమడుగు, జులై 12, ప్రభాతవార్త: ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి 62వ జన్మదిన వేడుకలను నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.చిన్నయ్య ఆధ్వర్యంలో పెద్దపసుపుల గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీ నుంచి డప్పులతో ఊరేగింపుగా బయలుదేరి బస్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన దండోరా జెండాలను ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మానికింది వెంకటేష్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌ఛార్జి కోళ్లపాటి మాతయ్య మాదిగ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణమాదిగ గారి నాయకత్వంలో దండోరా ఉద్యమ సమాజంలోని అందరి శ్రేయస్సుకు కృషి చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ, వృద్ధులు వితంతువుల పింఛన్ల పెంపు, వికలాంగుల పింఛన్లు, పేద ప్రజలకు అందించే రేషన్ కోటా పెంపు, రద్దయిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పునరుద్దరణ, ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ దండోరా ఉద్యమం సాధించిన విజయాలన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన 32 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ పోరాటంలో ఎలాంటి పదవులు ఆశించకుండా నిస్వార్థంగా అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మానవతాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొంతల ఓబులేసు, హరికృష్ణ, మేకల ఆంజనేయులు, మల్లయ్య, చంద్ర, ఎద్దుల సుబ్బయ్య, వీరయ్య, ఓబయ్య, దిబ్బయ్య, శంకర్, వెంకట రాముడు, లక్ష్మీపతి, శివయ్య, జి.శంకర్, దాసుగాళ్ల ఓబులేసు, నడిపి సుబ్బరాయుడు, ప్రసాద్, బాబు, శివ మల్లయ్య, నవీన్, ఎర్రన్న, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## కొడవలితో దాడి.. యువకుడికి తీవ్ర గాయాలు



సుండుపల్లె, జూలై 12,ప్రభాతవార్త : సుండుపల్లి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన దాడి ఘటనలో వీరబల్లి గ్రామానికి చెందిన చింతమాని నాగరాజ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల వివరాల ప్రకారం, సాతుపల్లికి చెందిన ప్రస్తుతం సుండుపల్లిలో నివాసముంటున్న గౌనుపల్లి ఆదినారాయణ కొడవలితో దాడి చేయడంతో నాగరాజ్ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. నాగరాజ్ నాగారపమ్మ గుడి వద్ద జరిగిన విందుకు హాజరై, మరో వ్యక్తితో కలిసి సాతుపల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా మండల కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడిన నాగరాజ్‌ను వెంటనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి నుంచి అందిన మెడికోలీగల్ సమాచారం ఆధారంగా కేసు దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు. ఘటన గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఏరియా వెటరినరీ ఆసుపత్రికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా డాక్టర్ సుదర్శన్‌రెడ్డి నియామకం

ముద్దనూరు, జూలై 12 ప్రభాతవార్త: ఏరియా వెటరినరీ ఆసుపత్రికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా డాక్టర్ సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు. పదోన్నతి పొందిన ఆయన త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు.డాక్టర్ సుదర్శన్‌రెడ్డి గతంలో చాపాడు మండలం చిన్న గురువలూరు పశువైద్యశాలలో పశు వైద్యాధికారిగా విధులు నిర్వహించారు. అక్కడ రైతులకు, పశుపోషకులకు అందుబాటులో ఉండి పశువైద్య సేవలను సమర్థవంతంగా అందిస్తూ మంచి గుర్తింపు పొందారు.ఇటీవల పదోన్నతి పొందిన ఆయనను ముద్దనూరు ఏరియా వెటరినరీ ఆసుపత్రికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆయన రాకతో ప్రాంతంలోని పశుసంవర్ధక శాఖ సేవలు మరింత మెరుగుపడటంతో పాటు రైతులకు, పశుపోషకులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.